# డాక్టర్ మహేంద్ర సింగల్ జీవితగాథ

నేను ఒక హైందవ కుటుంబములో జన్మించితిని. నా తలిదండ్రులు చాలా ధనికులు. నా తాతగారు (మా తల్లిగారి తండ్రి), భారతదేశములోని అతి పెద్ద పారిశ్రామికులలో ఒకరు. నేను చాల మంచి కుటుంబములో జన్మించాను. నేను నా తండ్రికి రెండవ కుమారుడను. నా తండ్రికి చైనా (పింగాణి) కార్ఖానా ఉండెను. మేము కప్పులు మరియు సాసర్లు తయారుచేసి మొదటి మరియు రెండవ ప్రపంచ యుద్ధములలో యూరప్ లో పోరాడిన బ్రిటిష్ సైన్యములకు కప్పులను మరియు సాసర్లను సరఫరా చేసితిమి. మా తండ్రి పదినుండి పన్నెండు వేలమంది కార్మికులను ఈ కార్ఖానాలో ఉద్యోగులుగా పెట్టుకొనెను.

నాకు నా చిన్నతనమును గురించిన అనేక సంగతులు గుర్తున్నవి. కాని నాకు గుర్తున్న వాటిలో ఒకటేమిటంటే నేను ఎప్పుడును దేనికైనను రెండు మారులు అడుగవలసిన అవసరము లేకుండెను. నేను దేనినడిగినను అది నా కనుగ్రహించబడేది. నేను పాడయ్యానని మీరనవచ్చును. అది నిజమే కావచ్చును, కాని నాకు కావలసినవన్నియూ పొందితిని, మరియు నా తండ్రి ఎప్పుడునూ ఏదియూ లేదని చెప్పలేదు. వాస్తవానికి మేము ఎప్పుడునూ మా తండ్రిని చూడలేదు, ఎందుకంటే ఆయన తన పని తొందరలో ఉండేవాడు. మరియు నా తల్లి గృహమును నడిపించెడిది. ఆమె నాకు చాల దయ చూపించినది, ఎంతో దయ చూపించినది. నా తండ్రి నిష్ఠగల హైందవుడుగా ఉండెను. అంటే హిందుత్వమును గురించి ఆయనకు ఏమియు తెలియదు గాని దానియందు నమ్మకము మాత్రముంచెను. ఆయన ఇతిహాసాలను నమ్మేవాడు. ఆయన హిందుత్వము ఒక మతమని నమ్మినాడు. ఆయన సంవత్సరములో చేయవలసిన పనులు సరియైన సమయములలో చేసెను. అయిననూ ప్రశ్నలు కలిగిన పిల్లలలో నేనొకడిని. నాకు తెలిసికోవలెనని ఆశ. ఆయనను ప్రశ్నలు అడగాలని ఉండేది. ఆయన నా ప్రశ్నలతో చాల అలసిపోయి ఒక రోజు నాతో ఈ విధంగా చెప్పెను, "నేను నీతో మాట్లాడకముందు నీవు నాతో మాట్లడకూడదు." మరియు భారత దేశములో ఆ దినములలో తల్లిదండ్రులు ఆ విధంగా చెప్ప గలిగేవారు మరియు ఆ విధంగా అడిగే వారు. కాలము మారిపోయినది.

అప్పుడు నా తండ్రి, 'నీవు నాతో మాట్లాడవద్దు' అన్నప్పుడు నేను మాట్లడలేదు. ఆయన నన్ను ప్రశ్నించేవరకు వేచియుండి, ఆయనకు జవాబివ్వకముందు నేను నా ప్రశ్నలలో ఒకదానితో అడ్డుకునే వాడిని. ఆయన దానిని తెలిసికొని, తెలివిగా నా తల్లి ద్వార నాతో మాట్లాడేవాడు. కాని నాకు ప్రశ్నలుండినవి, ఆయన అలసిపోయేవాడు.

నాకు రెండు సంఘటనలు సంభవించినవి. బహుశ నేను ఏడు లేక ఎనిమిది సంవత్సరముల వయస్సును కలిగియుంటిని. హిందుత్వమును గూర్చి నాకు బోధించుటకు నా తండ్రి ఒక గురువుని ఏర్పాటు చేసెను. ఈయన ఎండా కాలములోనైనా లేక చలి కాలములోనైనా ఉదయము ఆరు గంటలకు వచ్చేవాడు. ఆయన బోధ ఒక వింత శైలిలో ఉండెను. హైందవ లేఖనములను కంఠత చేయించెడివాడు. కంఠతచేయుటకు ఒక భాగమును ఇచ్చెడివాడు. ఆయన తిరిగి మరుసటి ఉదయము వచ్చేసరికి నేను కంఠత చేసినదంతయూ తిరిగి వల్లించవలసివచ్చేది. నేను చక్కగా చెప్పితే బాగానే ఉండేది. నేను చెప్పనట్లైతే ఇంకా ఎక్కువగా కంఠత చేయవలసి వచ్చేది. ఆ విధంగా జరుగుచుండేది. మేము ఆ లేఖనాలను చర్చించేవారము కాదు.

ఇది ఈ విధంగా జరుగుచుండగా, మేము ప్రతి సంవత్సరము దేవాలయానికి వెళ్ళుచుండెడివారము. ఈ ఆలయము మేము నివసించిన స్థలమునుండి పది మైళ్ళ దూరములోనుండెను. మీకు ఈ సంగతి తెలుసునో లేదో నాకు తెలియదు గాని భారతదేశములో ఒక దేవాలయపు దేవునికి మీ భక్తిని చూపించవలెనంటే ఆ దేవాలయానికి కాలినడకను వెళ్ళాలి. ఇప్పుడు మా నాన్నగారికి అంత సమయముగాని లేక అన్ని మైళ్ళు నడచుటకు శక్తిగాని లేదు. కాబట్టి ఏమి చేసెడి వారమంటే కారులో వెళ్ళెడివారము. నేను దీనిని ముందు తెలిసికొనలేదు, గాని తరువాత గ్రహించాను. మేము కారులో దాదాపు దేవాలయము వరకు వెళ్ళేవారము గాని దేవాలయమునకు కాదు. మేము కారును దేవాలయమునుండి కొన్ని గజముల దూరములో విడిచిపెట్టి, కారు దిగి తర్వాత మేమందరము మిగిలిన పది లేక ఇరువై యడుగులు దేవాలయమునకు నడుచుకొని వెళ్ళేవారము. నా తండ్రి దారంతయు నడువలేదని దేవునికి తెలియదు. ఆయన తన ఇంటినుండి దారంత

యు నడిచి వచ్చాడని దేవుడు అనుకుంటాడని, అప్పుడు దేవుడు చాల సంతోష పడతాడని నా తండ్రి మనస్సులో ఒక తలంపు ఉండేదని నేను అనుకొంటాను. నేను ఈ దేవాలయమునకు వెళ్ళుటకు చాల ఇష్టపడుచుంటిని. ఎందుకంటే అక్కడ ఒక ప్రత్యేకమైన మిఠాయి అర్పించబడుచుండేది. నేను ఆ మిఠాయిని ఎంతో ఇష్టపడేవాడిని. అది తెలుపు రంగులో ఉండేది. చాల రుచికరముగాను ఉండేది. లోకములో ఇంకెక్కడ కూడ దానివంటిది లేదు. ఆ మిఠాయిలో భాగము పొందుటకు నేను ఆ సంవత్సరాది పండుగ కొరకు వేచి ఉండేవాడిని. నేను ఆ సమయములో దానిని ఇష్టపడేవాడిని. నా తండ్రి ఒక పెద్ద గిన్నె నిండా ఈ మిఠాయిలు దేవుడికి అర్పణగా తీసికొని వెళ్ళేవాడు. మేము మెట్లు ఎక్కి దేవాలయము వరకు వెళ్ళి, క్రింద కూర్చొని అర్పణ చేయుచుండెడివారము. అప్పుడు సంవత్సరాది యాత్రను ఆనందించుటకు అవకాశము దొరికేది; నాకు మిఠాయిలు, వారికి దేవాలయము. ఈ విశేషమైన సమయములో మేము దేవాలయములోనికి వెళ్ళి కూర్చుంటిమి. పూజారీ మరియు ఆయన సహోదరులు ఉండిరి. నా తండ్రి స్థితిని బట్టి అందరు ఆయన పట్ల ప్రత్యేకమైన శ్రద్ధను కనుపరచిరి. గంట కొట్టిన తర్వాత దేవుడు ఆ అర్పణను అంగీక రించు లాగున మేమందరము కన్నులు మూసికొనవలెను. ఇప్పుడు వారందరు కన్నులు మూసికొనినప్పుడు ఆ అర్పణకు ఏమి చెడు జరుగకూడదనే నిశ్చయత కలిగియుండుటకు నేను నా కన్నులు తెరచి ఆ మిఠాయిల గిన్నెపై ఉంచేవాడిని. అన్నిటికంటె ముఖ్యముగా నా పూర్తి భాగమును పొందుటకు ఆసక్తితో ఉంటిని. ఈ సమయములో వారందరు కన్నులు మూసికొనియుండగా, నేను నా కన్నులను ఆ మిఠాయిల గిన్నెమీద కేంద్రీకరించియుండగా ఒక ఎలుక కనిపించింది. వారందరు కన్నులను మూసికొని ధ్యాన పూర్వకముగా కూర్చొని యుండగా, ఈ ఎలుక తిన్నగా ఆ మిఠాయిల గిన్నె దగ్గరకు వెళ్ళుటకు సాహసించినది. నేను ఆనందించబోయె గిన్నెను ఈ ఎలుక తాకుతుందేమోనని భయపడ్డాను. కాబట్టి పెద్దగా అరిచాను. 'చూడండీ, అక్కడ ఒక ఎలుక ఉన్నది!' అని చెప్పాను. వారందరు కన్నులు తెరిచారు, ఆ ఎలుక పారిపోయినది. నా తండ్రి నా మీద చాల ఆగ్రహించాడు ఎందుకంటె నేను ఆ ఆరాధనలో పూర్తిగా అసభ్యకరముగా ప్రవర్తించితిని. ఆలయములో ఈ రకమైన ప్రవర్తనకై నేను దండించబడితిని. నన్ను నా గదిలో పెట్టి మూడు రోజుల వరకు తాళము వేసి

ఆహార పానీయములు లేకుండజేసిరి. అదృష్టవశాత్తు నా తల్లి ఆ శిక్షలను విస్మరించి నాకు తిండి పెట్టెను. కాని ఆ సంవత్సరము మిఠాయిలు తినుటకు నేను వెళ్ళలేదు. నా మనస్సులోని ప్రశ్న ఏమిటంటే, దేవుడు కేవలము ఒక చిన్న ఎలుకనుండి ఈ మిఠాయిని కాపాడుకోలేకపోతే ఇక నేను ఆలయానికి ఎందుకు వెళ్ళాలి? కేవలము మాట్లాడినందుకే నేనెందుకు ఇంతగా శిక్షించబడాలి? ఇదంతయు నాలో నేను ఆలోచించుకొనుచుంటిని. మరియు ఆ పెద్ద ప్రశ్న నా మనస్సులో ఉండెను. నేను నా గురువు యొద్దకు వెళ్ళి కొన్ని ప్రశ్నలు అడిగితిని. ఆయనను ప్రశ్నించుటలో నాకుగల ధైర్యమును చూచి ఆ గురువు అదిరిపడ్డాడు. ఇప్పుడు దయచేసి ఆయన ఇచ్చిన జవాబును చాల జాగ్రత్తగా వినండి ఎందు కంటె అది నా మనస్సులో జరిగిన దానికంతయు ఒక సూచికగా ఉన్నది. ఈ వ్యక్తి నా కళ్ళలో కళ్ళుపెట్టి కొన్ని నిమిషముల వరకు తేరి చూచి తరువాత గంభీర స్వరముతో ఈ విధంగా చెప్పెను, 'కుమారుడా, నీకు జవాబు తెలిసి యుండినట్లైతే ఈ విధంగా ప్రశ్నించేవాడివి కాదు.' నేను నా గదిలోనికి వెళ్ళి దాని గురించి ఆలోచించి సంతోషించితిని. నేను నిజంగా చాల లోతైన మరియు సిద్ధాంతపరమైన జవాబును విన్నానని అనుకొంటిని. అప్పుడు నేను ఒక చిన్న పిల్ల వానిగా ఈ జవాబును విశ్లేషించి చూచి ఈయన నిజంగా ఏమియు చెప్ప లేదని తెలిసికొంటిని. కావున నేను తిరిగి మరుసటి ఉదయము ఆరు గంటలకు ఆయన యొద్దకు వెళ్ళి, "అయ్యా, మీరు నా ప్రశ్నకు జవాబివ్వలేదు" అని అన్నాను. తిరిగి అదే జవాబు వచ్చినది, "కుమారుడా, నీకు జవాబు తెలిసి యుండినట్లైతే ఈ విధంగా ప్రశ్నించేవాడివి కాదు." రెండు పార్లు అడిగిన తర్వాత ఆయన జ్ఞానము కలిగిన వాడు కాదని నిర్ణయించుకొన్నాను. ఈలోగ ఆ గురువు నేను విప్రయోజకుడైన శిష్యుడనని తలచి రాజీనామా చేసినాడు. ఆయన నా తండ్రితో, "నేను నీ కుమారునికి బోధించలేను. నీ కుమారుడు నీ కుటుంబమునకు అవమానము తేనైయున్నాడు. విద్య నేర్చుకొనుటకు తగినవాడు కాదు." అని చెప్పెను. ఒక గురువు రాజీనామా చేయడమనేది కుటుంబమునకు గొప్ప అవమా నముగా ఎంచబడినది. నేను దీనికై తగిన విధంగా శిక్షించబడ్డాను. నేను చాల కాల ము తర్వాత ఈ సిద్ధాంతపరమైన అర్థాన్ని తెలిసికొన్నాను కాని ఆ సమయములో ఆయన నా ప్రశ్నకు జవాబిచ్చియుండాల్సిందని అనుకొన్నాను. ఇది ఇక్కడితో అయిపోయినది. ఇక ఏ మాత్రమును హైందవ వాక్యములు నేర్చుకొనలేదు.

చాల చిన్న వయస్సులోనే నేను ఉన్నత పాఠశాల చదువును ముగించుకొన్నాను. నేను బడాయిగా చెప్పుకోవడంలేదుగాని నేను పన్నెండు సంవత్సరాలకే ఉన్నత పాఠశాల చదువును ముగించుకొన్నాను. నేను ఒక మంచి విద్యార్థిగా ఉంటిని. నేను ఉన్నత పాఠశాల చదువును ముగించిన తర్వాత హిందుత్వములో నాకుగల శ్రద్ధను నా తలిదండ్రులు చూచి, విశ్వవిద్యాలయములో మూడు సంవత్సరములు హైందవ శాస్త్రములను చదువుటకు అనుమతించిరి. ఇంగ్లండునందు ఆక్స్ ఫర్డ్ లో నేను హైందవ సిద్ధాంతాలను, హైందవ మతమును చదివి ఆనందించితిని. ఇంగ్లండునందు చాల మంచి సమయమును కలిగియుంటిని. నేను నా తండ్రికి దూరముగానుంటిని. నేను నిజంగా దానిని సాధించానని అనుకొంటిని. నేను నా తండ్రికి ఉత్తరము వ్రాసి ఈ విధముగా చెప్పితిని, " నాన్నగారు, నన్ను ఆక్స్ ఫర్డ్ పంపినందుకు చాల వందనములు. నేను చాల మంచి సమయాన్ని కలిగియు న్నాను." నా తండ్రి చాల కోపోద్రేకుడై ఇట్లా అన్నాడు, " అక్కడ మంచి సమయాన్ని కలిగియుండటానికి నేను నిన్ను పంపలేదు. నీవు చదువుకొనుటకు మాత్రమే పంపితిని. తిరిగి వచ్చేయి!" నేను భారత దేశమునకు తిరిగి వచ్చితిని. నా తండ్రి నన్ను తన వ్యాపారములో చేరుమని కోరెను. నాకు ఆయన వ్యాపార ములో శ్రద్ధ లేదు. " సరే, నేను కాలేజీకి తిరిగి వెళ్తాను." అని చెప్పితిని. నేను ఆ విధంగా చేసి గణిత శాస్త్రమునభ్యసించితిని. నేను గణితమును చాల ఇష్టపడితిని అది చాల గొప్ప పఠనాంశము. నేను గణిత శాస్త్రములో గురువు(ఉపాధ్యాయుని) విద్యను పూర్తిచేసుకొంటిని. ఇప్పుడు నీవు ఏమి చేస్తావు? అని నా తండ్రి అను కొనెను.

భారతదేశములో ఒక క్రైస్తవ పాఠశాల ఉన్నది. ఈ పాఠశాల ఒక గణిత బోధ కుని కొరకు వెదకుచున్నది కావున వారు నాకు ఆ ఉద్యోగమునిచ్చిరి. ఆ పాఠశాల దక్షిణ బాప్టిష్టులచే నడుపబడింది. వారి ప్రధానోపాధ్యాయుడు ఆస్ట్రేలియాలోని సిడ్నీనుండి వచ్చిన ఆస్ట్రేలియన్ మిషనరి. ఆయన నాకు ఉద్యోగమునిచ్చినాడు. ఆ పాఠశాలలో బోధించుటకు నియమించబడినవారిలో నేనొక్కడినే క్రైస్త వేతరు డను. ఒక రెండు సంవత్సరములు క్రైస్తవ పాఠశాలలో పని చేసిన తర్వాత డబ్బులు చాలడంలేదని నేను తెలిసికొని, ఆయన దగ్గరికి వచ్చి ఉద్యోగము కొరకు అడుగుతానని అనుకొని నా తండ్రి ఆ పాఠశాలకు పంపెను. ఆయన

తెలిసికోలేనిది, నాకు తెలియనిది ఏమిటంటే అక్కడే నేను యేసు క్రీస్తును గూర్చి వింటానని. నేను 1960, మే నెలలో అక్కడికి వెళ్లితిని మరియు ఆ పాఠశాలలో మూడు సంవత్సరాలనంతరము 1963 జూలైలో క్రైస్తవుడనైతిని. జరిగిందేమిటి? ఒక అమెరికా మిషనరి ఇల్లినోయిస్ లోని పీటస్ నుండి నా దగ్గరకు వచ్చి ఇట్లా అన్నాడు, " యేసులో నమ్మకముంచు, నీవు రక్షించబడుతావు". నేను ఈ ప్రియ సహోదరుని, " నమ్మడం అంటే అర్థమేమిటి?" అని అడిగాను. ఆయన వాస్తవానికి నా ప్రశ్నకు జవాబివ్వలేదు. ఆయన దాదాపు నలభై ఐదు నిమిష ములు నాతో మాట్లాడి, " సరె, నేను నీ కొరకు ప్రార్థన చేస్తాను, కాని సత్యమును అంగీకరించుటకు నీవు సిద్ధంగా లేవని నేను కనుగొనగలను." అని చెప్పి నన్ను ఒంటరివానిగా విడిచిపెట్టెను. ఆస్ట్రేలియా బాప్టిస్టు మిషనరీయైన ప్రధానోపాధ్యా యుడు రెండు విషయాల్లో నన్ను ఇష్టపడ్డాడు: ఆయనకు కూడ గణిత శాస్త్ర మంటే ఇష్టం మరియు మా ఇద్దరికి టెన్నిస్ అంటె ఇష్టం. కాబట్టి మేమిద్దరము చాల స్నేహంగా ఉంటిమి. అప్పుడు ఆయన తన గృహమునకు బైబిలు పఠన కొరకు నన్నాహ్వానించెను. " బైబిలు పఠనకు ఎవరికి వెళ్లాలని ఉంటుంది?" అని ప్రశ్నించితిని. కాని వెళ్ళితిని. నేను మొదటిసారిగా బైబిలు పఠనకు వెళ్లినచోట ఒక బ్రిటిష్ మిషనరి కూడ ఉండెను. ఆమె కూడ బైబిలు పఠన కొరకు వచ్చినది. నేను ఈ బ్రిటిష్ మహిళను బైబిలు పఠనలో చూచినప్పుడు ఆకర్షించబడితిని. నాతో బయటికి వస్తుందేమోయని అడిగినప్పుడు ఆమె ఈ విధంగా చెప్పింది, " నేను క్రైస్తవులతో మాత్రమే బయటికి వెళ్తాను. " నేను ఆమె చాల గర్విష్ఠియని అనుకొన్నాను. కాని ఆమె అక్కడ ఉన్నందువలన, " నీతో మాట్లాడుతాను" అని చెప్పినందువలన, ఆమె ప్రక్కన కూర్చొని, ఆమెను గమనించుటకు నేను బైబిలు పఠనకు వెళ్ళుటకు తీర్మానించుకొంటిని.

ఈ బైబిలు పఠనలో రెండు విషయములు సంభవించినవి: మనుష్యులు ప్రశ్నలు అడుగుటకు భయపడలేదు మరియు " నాకు జవాబు తెలియదు" అని చెప్పడానికి భయపడలేదు. వారు ఈ రెండు విషయాలలో చాల యదార్థముగా నుండిరి. వారందరు పరిశోధకులు: వారు చేయు పని - జవాబులకొరకు ఎదురు చూచుట, వెదకుట. ఇప్పటికి, 'మాకు అన్ని జవాబులు తెలుసు' అని సూచించే మనుష్యులతో మాట్లాడడానికి నాకు కష్టముగానుండును. ఇక జవాబులు కను

గొననవసరము లేదు' అనే స్థితికి ఎవరైనా చేరుకొన్నారు అని నమ్మడానికి వీలు లేదు. అంతిమ సత్యాన్ని వెదకే వాడినైతే ఇది ఎప్పుడునూ అంతము కాదనుకొంటాను. మూడవది, నన్ను ఆ గుంపులో ఒకడిగా అంగీకరించారు. " సరె, నీవు క్రైస్తవుడవు కాదు, నీవు ఈ గుంపులో ఒక భాగము కాదు." అని వారు నాతో అనలేదు. నేను వారిని ఎన్నో రకములైన ప్రశ్నలు అడుగుచుంటిని. వారు ఎంతో ఓపికతో జవాబులిచ్చుటకు ప్రయత్నించుచుండెడివారు. వారు జవాబివ్వలేక పోయినప్పుడు, " మాకు తెలియదుగాని ఇంకను దాని విషయమై పరిశోధన చేస్తాము" అని చెప్పేవారు. ఈ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాకు ఒక యోహాను సువార్తను ఇచ్చాడు. మరియు ఆ సువార్తయొక్క ఆరంభపు మాట లేమిటంటే, " ఆది యందు ". నీవు హైందవుడవైనట్లైతే నీకు ఈ మాటలు చాల చమత్కారముగానుండును. ఎందుకంటే హైందత్వము ఆరంభములనుగురించి మాట్లాడదు. హిందుత్వములో ప్రతిదియునూ కొనసాగేదిగా ఉంటుంది. కాబట్టి " ఆది యందు" అంటే ఏమి అర్థమిచ్చుచున్నదో తెలిసికొనలేకపోతిని. కాని యోహాను సువార్త నిజముగా నాతో మాట్లాడినది. ఇంకొక విషయము జరిగినది. హైందవ లేఖనములలో నాకు కల్గిన ప్రశ్నలకు యోహాను సువార్తను చదువు చుండగా జవాబులు దొరికినట్లనిపించినది. నేను వెదకుచుండగా హిందుత్వము లోని పరిశోధనలన్నిటికి యోహాను సువార్తలో సంతృప్తికరమైన జవాబులున్నవి. అయినను ఎవరునూ నాతో మాట్లాడలేదు. ఇది చాల ఆసక్తికరమైనది. బైబిలు పఠనలో ఎవరునూ నాతో , " నీవు క్రైస్తవుడవు కమ్ము" అని చెప్పలేదు. నేను ఆ గుంపులో ఒక భాగముగా ఉండాలని వారు కోరినారు. నేను క్రైస్తవుడుగా అగుటకు నా మీద ఏమి ఒత్తిడి లేదు.

ఈ విధంగా కొంతకాలము జరిగిన తర్వాత, దాదాపు అదే సమయములో మేజర్ అయన్ థామస్ అనే వ్యక్తి ఆ పట్టణమునకు వచ్చెను. ఒకానొక చర్చిలో ఒక వారము వరకు కూడికలు పెట్టెను. నాకు మేజర్ థామస్ తెలియదు. కాని దేవుడు తన కార్యమును జరిగించినరీతిగా ఈ ఆంగ్ల మహిళ నాతో, " నీవు మేజర్ థామస్ దగ్గరికి వెళ్లి ఆయన చెప్పేది వింటావా?" అని అడిగింది. " నీవు నాతో వస్తే వెళ్తాను" అని అన్నాను. " నీతో తప్పక వస్తాను" అని చెప్పింది. నేనెట్లా కాదనగలను? కాబట్టి ఈ పట్టణములోని ఈ చర్చిలో మేజర్

థామస్ చెప్పేది వినుటకు వెళ్ళితిమి. ఆహా! అది నా జీవితములోని సంతోష కరమైన సాయంసమయములలో ఒకటి. మేము తర్వాత ఒక కప్పు కాఫి త్రాగుటకు బయటికి వెళ్ళితిమి. మేజర్ థామస్ ఎంతో మంచి వక్త. నేను ఆయన చెప్పేది జాగ్రత్తగా వింటిని. ఆయన దాదాపు ఒక గంట సేపు మాట్లాడెను. నేను ఆయనను తర్వాత కలిసికొని " అయ్యా, నేను వచ్చి మీతో మాట్లాడవచ్చునా?" అని అడిగితిని. ఆయన నాకు కొంత సమయాన్ని ఇచ్చాడు. ఆ ఏకాంత సమయ ములో నాలుగున్నర గంటలు మాట్లాడితిమి. ఆయన నా ప్రశ్నలకు చురుకుగాను, ప్రేమతోను, జ్ఞానయుక్తమైన సమాధానములనిచ్చెను. మీకు ఇది తెలుసునో లేదో నాకు తెలియదుగాని మేజర్ థామస్ ఎప్పుడునూ మిమ్మును క్రైస్తవుడుగా అవుమని అడగడు. ఆయన నన్ను అడుగలేదు. కాని ఆయన నాకు క్రీస్తుయొక్క అదృశ్యమైన లక్షణాల పరిమాణములను పరిశోధించుట తప్ప మరి ఏ గత్యంతరము లేకుండ చేసెను. యోహాను సువార్త, బైబిలు పఠనములు, ప్రజలయొక్క జీవనశైలి, మేజర్ థామస్ ను కలిసికొనుట - ఇవన్నియు తుది ప్రశ్న యైన, " యేసు క్రీస్తుతో నేను ఏమి చెయ్యాలి? " అనే ప్రశ్నకు దారి తీసినవి. " సరె, దీనివలన నేనేమియు పోగొట్టుకొనను. క్రీస్తు నిజమైతే, నా పరిశోధన యేసు క్రీస్తుయొద్దకు నడిపిస్తుంది. క్రీస్తు నిజము కానట్లైతే, నేనేమియూ పోగొట్టుకొనను. " అని చెప్పితిని. కాబట్టి ఆ విధమైన తెలివి కల్గిన జ్ఞానముతో 1963, జూలై మధ్యలో ఉదయము 2 గంటలకు, " యేసూ, నేను నిన్ను అంగీకరించుటకు ఇష్ట పడుచున్నాను." అని చెప్పితిని. ఇంకొక విధంగా చెప్పాలంటే నేను క్రైస్తవుడనయ్యాను. ఒక వారము తర్వాత నాకు బాప్తిస్మము ఇవ్వబడెను. నా బాప్తిస్మఉత్సవములో దాదాపు రెండువేల మంది మనుష్యులు ఉండిరి. ఎందుకనగా వారు నేను క్రైస్తవుడనయ్యానని నమ్మలేదు. వారు వచ్చి స్వయముగా చూడవలసి వచ్చింది. అప్పుడు నేను నా తలిదండ్రులను ఫోను మీద పిలిచాను ఎందుకంటే వారికి ఈ శుభవార్తను చెప్పుటకు ఆశించితిని. నాకు ధైర్యమున్ననూ నా తండ్రితో మాట్లాడుటకు సాహసించలేదు. నేను నా తల్లిని పిలిచి జరిగినదంతా చెప్పితిని. ఫోను మీద చాల నిశ్శబ్దముండెను. " నేను నీ తండ్రితో చెప్పవలసి ఉంటుంది" అని ఆమె అన్నది. " అవును, నీవు చెప్పాలని నిరీక్షిస్తున్నాను" అని అన్నాను. నా తండ్రికి ఆమె చెప్పియుండునని నమ్ము చున్నాను గాని నేను వారి దగ్గరినుండి ఏమియు వినలేదు. నా తండ్రి కోపముతో

నిజంగా ఇంటి కప్పును గుద్దియుండవచ్చునని అనుకొన్నాను. ఆయన బహు ఆగ్రహుడై నన్ను తన కుమారునిగా ఒప్పుకొనక ఆస్తికి వారసునిగా చేయలేదు. 1963లో ఆ రోజునుండి ఈ రోజువరకు కుటుంబముతో నాకు ఎటువంటి సంబంధము లేదు. నేను వారికి చెందనట్లుగా కుటుంబ జాబితాలోనుండి నా పేరును తీసివేసినారు. నా తండ్రి తమ్ముడైన నా చిన్నాయన నాకు విషమిచ్చుటకు ప్రయత్నించెను. నిస్పృహతో, ఎవరునూ నాతో మాట్లాడలేదు. నా స్నేహితులు నన్ను విడిచి పెట్టిరి, నా బంధువులు నన్ను అంగీకరించలేదు, అందరూ నాతో సంబంధములను తెంచుకొనిరి. నా కుటుంబమునకు గల ప్రభావమువలన వారు భారత దేశములో ఉండుట కష్టమనియు, వారి వీసాలు రద్దు చేయబడుననియు భయపడి నాతో పని చేయుచుండిన మిషనరీలు అందరూ భారత దేశమును విడిచిపెట్టి వెళ్ళిపోయిరి. ఒక కుటుంబ సభ్యుడు చనిపోయినప్పుడు నేను భరతదేశమునకు వచ్చితిని. అప్పుడు ఇంటిలో నుండుటకు నాకు అనుమతి దొరకలేదు. కుటుంబ వ్యవహారములలో పాల్గొనుటకు నాకు అనుమతి లేదు. వాస్తవానికి, నా సహోదరుడు, " నీవు కుటుంబమునకు ఒక అవమానముగానున్నావు. ఇంకా ఎక్కువ అవమానమును తెచ్చుటకు ఎందుకు ఇంకా ఇక్కడనున్నావు?" అని నాతో అన్నాడు. కాబట్టి నేను తిరిగి అమెరికాకు వచ్చితిని. ఎందుకంటె ఇది స్పష్టము - నన్ను ఎవ్వరు కావాలనుకోవడంలేదు. ఒక సంవత్సరము తరువాత నా తల్లి మరణించినది. ఆమె చనిపోయిన దాదాపు ఒక సంవత్సరము వరకు ఆమె మరణ వార్తను నేను వినలేదు. నా తల్లి చని పోయిన తర్వాత నా సహోదరి ఒకే ఒక ఉత్తరము నాకు వ్రాసినది. దానిలో ఆమె, " హఠాత్తుగా తల్లి చనిపోయినది" అని చెప్పి నది. నేను నా తల్లికి చాల ఆత్మీయునిగా ఉంటిని. ఆమెను అత్యధికముగా ప్రేమించితిని. నా జీవితములో ఆమె నాకు ఒక ప్రత్యేకమైన వ్యక్తి. ఆమె అస్వస్థురాలుగానున్నప్పుడు నాకు తెలియకుండుట, కుటుంబ సభ్యునిగా నేను ఇంకా దానిని అవమానముగా తలంచుచున్నాను. అది చాల బాధాకరముగానున్నది. నన్ను నమ్మండి, అది నన్ను చాల ఎక్కువగా బాధపరచుచున్నది. ఎందుకంటె నా పట్ల వారు ఈ విధంగా వ్యవహరించుటకు నేనేమియునూ చేయలేదు. క్రైస్తవుడుగా అయినందుకు ఒక వ్యక్తికి ఎందుకు ఇంత శిక్ష? నా పిల్లలు ఎదిగియున్నారు. నా కుమార్తె ఇల్లినోయిస్ విశ్వవిద్యాలయము, క్యాంపేన్ నందు మరుసటి సంవత్స

రములో సీనియర్ అవుతుంది.ఆమె చిన్నగున్నప్పుడు ఒక రోజు నన్ను, " నాయనా, అమ్మమ్మ లేక నాయనమ్మ అంటే ఏమిటి?" అవ్వ అంటె ఏమిటో చిన్న బిడ్డకు ఎట్లా వివరించుదురు? అవ్వ అంటే మనము మాట్లాడే ఒక భావన కాదు. అవ్వ అంటే మనము మాట్లాడే ఒక సంబంధము. అంకుల్ అంటే ఏమిటో ఆంటీ అంటే ఏమిటో నా పిల్లలకు తెలియదు. బంధువులతో ఆడుకోవడం అంటే ఏమిటో వారెరుగరు. అవును, ప్రభువు నేనాయనలో కనుగొనినదానికి చాల పెద్ద విలువ కట్టినాడు. ఒకవైపు ఒంటరితనము, కుటుంబం నాపట్ల వ్యవహరించినతీరు, మరొకవైపు దేవుడు నాకున్నాడు మరియు ఆయన నా అవసరాలను తీరుస్తున్నాడు. ఆయన నాకన్నీ అనుగ్రహిస్తున్నాడు. ఆయన ఎల్లప్పుడు, ఎల్లప్పుడు, ఎల్లప్పుడూ నాతో ఉన్నాడు. ఒక రోజు ఎవరో నన్ను నా తలిదండ్రుల ప్రవర్తన నాకు తెలిసినట్లైన వేరేవిధంగా ప్రవర్తించేవాడినా అని అడిగారు. నేను దాని గురించి ఆలోచించితిని. అవును, నేను నా కుటుంబముతోనే ఉండేవాడిని. కాని దేవుడు మరియు కుటుంబము మధ్య ఎన్నుకోవలసి వస్తే, నా జవాబు ఈ దినమున కూడ 1963లో ఉన్నట్లే ఉండేది.